ప్రజాశక్తి

శుక్రవారం 16 జూన్ 2023 5

శ్రీ సత్యసాయి

రిజిస్ట్రేషన్ల పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు

ప్రజలంతా ఉపయోగించుకోవాలి
జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలోని అన్ని సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ శాఖ సేవలు అందించనుందని, ప్రజలంతా రిజిస్ట్రేషన్ సేవలను ఉపయోగించుకోవాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు పిలుపునిచ్చారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సచివాలయంలో రిజిస్ట్రేషన్ సేవల పోస్టర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ శాఖ సేవలు అందించడం మంచి పరిణామం అన్నారు. ప్రజల ముంగిటకు రిజిస్ట్రేషన్ సేవలు తీసుకురావడం జరిగిందన్నారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అందించే సేవలకు సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించాలన్నారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ శాఖ సేవలు అందించడం వల్ల ప్రజలకు ఎన్నో రకాల వ్యయప్రయాసలు తప్పుతాయన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి ఎన్.మాధవి మాట్లాడుతూ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయాల్లో మార్టిగేజ్ రసీదు, వీలునామా, తనిఖీ దస్తావీజు, విక్రేత స్థలాలు, స్పెషల్ వివాహాలు, ఇతర రకాల సేవలు అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, జిల్లా రిజిష్టర్ కష్ణకుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌లు మధులత, భవానీ శంకరి, సిపిఒ విజయ్ కుమార్, డీఆర్డీఏ పీడీ నరసయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

లోకల్... నాన్‌లోకల్..!

ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో లోకల్, నాన్ లోకల్ వివాదం రాజుకుంటోంది. అధికారపార్టీలో మొదలైన అసమ్మతి రాగం ఇప్పుడు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి తాకుతోంది. ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలోనూ ఈ అంశం తెరపైకి వస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ వచ్చిన నినాదం ఇప్పుడూ మొదలైంది. అది సొంత పార్టీల నుంచే వస్తుండటం గమనార్హం.

- ◆ తెరపైకి స్థానికత అంశం
- ◆ ఎన్నికలకు ముందు మొదలైన నినాదాలు
- ◆ వైసిపి, టిడిపి రెండింటిలోనూ ఇదే పరిస్థితి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

హిందూపురం వైసిపిలో ఇన్‌ఛార్జీగానున్న మహమ్మద్ ఇక్బాల్‌కు స్థానిక వైసిపి నాయకులే స్థానికేతరులంటూ నాన్‌లోకల్ సమస్యను ముందుకు తెచ్చారు. ఐపిఎస్ రిటైర్డు ఉద్యోగి అయిన మహమ్మద్ ఇక్బాల్ 2019 ఎన్నికలకు ముందు హిందూపురం నియోజకవర్గానికి వైసిపి టిక్కెట్టు ఇచ్చారు. ఆ ఎన్నికల్లో ఆయన పోటీచేసి ఓటమి చెందారు. అయితే ఆ తరువాత కూడా నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా ఉన్నప్పటికీ స్థానిక నాయకులకు, ఆయనకు మధ్య విభేదాలు కొనసాగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయనకు వచ్చే ఎన్నికల్లోనూ టిక్కెట్టు ఇవ్వాలని మైనార్టీలు ప్రదర్శనలు చేపట్టారు. ఈ సమయంలో ఆయన స్థానికేతరుడంటూ అసమ్మతివర్గం పాత నినాదాన్నే మరోమారు ముందుకు తీసుకొచ్చింది. ఇక్కడ మొదలైన ఈ నినాదం క్రమంగా ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తోంది. అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలోనూ మంత్రి ఉషచరణ్ శ్రీకి వ్యతిరేకంగా అసమ్మతి గ్రూపు నాన్ లోకల్ నినాదాన్ని తీసుకొచ్చింది. స్థానికులకే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు ఇవ్వాలన్న డిమాండ్‌ను వినిపిస్తోంది. ఉషచరణ్ శ్రీ 2019 ఎన్నికలకు ముందే వైసిపిలో చేరారు. మొదటి ఎన్నికలోనే గెలుపొందారు. ఆ తరువాత మంత్రి అయ్యారు. మంత్రి కూడా మొదటి స్థానిక ద్వితీయ శ్రేణి నాయకులకు, ఆమెకు మధ్య గ్రూపు తగాదాలున్నాయి. అసమ్మతి గ్రూపు ఇప్పుడు నాన్‌లోకల్ అంశాన్ని తెరపైకి తెచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందా లేక పార్లమెంటు సభ్యుల వరకు పాకుతుందా అన్న చర్చ రాజకీయాల్లో సాగుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనున్న అనంతపురం, హిందూపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్ ఇద్దరూ కర్నూలు జిల్లాకు చెందిన వారు. వీరి విషయంలోనూ ఈ అంశం ప్రస్తావనకు వస్తూనే ఉంది. అయితే పై ఇద్దరూ జిల్లాలోనే ఎక్కువ కాలం పనిచేయడంతో ఇక్కడి వారేనన్నట్టుగా ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం ప్రతి అంశం వివాదాస్పదం అవుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. లోకల్, నాన్‌లోకల్ అంశం ఇప్పుడు తెలుగుదేశం పార్టీలోనూ చర్చకు వస్తుండటం గమనార్హం. ప్రధానంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఈ అంశంపై వివాదం నడుస్తోంది. నియోజకవర్గ ఇన్‌ఛార్జీగానున్న ఉమామహేశ్వరనాయుడు బెళుగుప్ప మండల వాసిగానున్నారు. ఈ మండలం ఉరవకొండ నియోజకవర్గం పరిధిలో ఉంటుంది. ఆయన కళ్యాణదుర్గంలోనే ఉంటున్నారు. అయితే అక్కడ మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరికి ఆయనకు మధ్య సఖ్యత లేదు. తరచూ వివాదాలు కొనసాగుతున్నాయి. ఎన్నికలు వచ్చేసరికి ఇటువంటి అంశాలు మరిన్ని ముందుకొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండు పార్టీల్లోనూ సొంత పార్టీ నాయకుల నుంచే స్థానికత అంశం ముదురుతుండటంతో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి.

'అనంత'లో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

- ◆ జులై 12 నుంచి 14 వరకు సమావేశాలు
- ◆ హాజరుకానున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బివి.రాఘవులు

అనంతపురం నగరంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జులై 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ తెలిపారు. ఈ కమిటీ సమావేశాల సందర్భంగా నగరంలో పలు కార్యాక్రమాలను సిపిఎం చేపట్టినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ గురువారం స్థానిక గణేనాయక్‌భవన్‌లో కరపత్రాలను విడుదల చేశారు.

వార్త మెయిన్‌లో..

కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటా : పల్లె

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి నియోజకవర్గంలో నిరంతరం కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటానని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ తన వద్ద పనిచేసే వ్యక్తిగత సహాయకుడైన తన పార్టీ సభ్యుడైన తనకు సోదరులాంటి వారని అన్నారు. వారంతా తన కుటుంబ సభ్యులని వారికి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లె రఘునాథరెడ్డి వ్యక్తిగత సహాయకులు బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రామాంజనేయులు, గ్రామీణ కన్వీనర్ విజయ్ కుమార్, హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, అంబులెన్స్ రమేష్ ,బొమ్మయ్య, గూడూరు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

స్వాహా సొమ్మును రికవరీ చేయండి

ముదిగుబ్బ : ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 వరకు చేసిన పనులకు 17వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం మండలకేంద్రంలో ప్రజావేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ సామాజిక తనిఖీలో వెల్లడైన అవినీతిని వెల్లడించారు. రూ. 17 కోట్ల విలువైన పనులకు గాను రూ. 67వేలు స్వాహా జరిగినట్లు అధికారులు తెలిపారు. స్వాహా సొమ్మునురికవరీ కి ఆదేశించారు ఈ కార్యక్రమంలో ద్వామా పీడీ రామాంజనేయులు, డివిఒ రమణారెడ్డి, ఎపిడి వెంకటాచలపతి, ఎంపిడిఒ విజయలక్ష్మి, ఎపిఒ రవి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణనికి భూమిపూజ

చిలమత్తూరు : మండల పరిధిలోని కాపు చన్నం పల్లి గ్రామంలో పోతులప్ప స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన సీనియర్ విలేకరి నరసింహారెడ్డి ఆలయ నిర్మాణానికి రూ. 6 లక్షలు విరాళాన్ని ప్రకటించారు. అలాయనిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయనిర్మాణ కమిటి సభ్యులు నాగరాజు, రామచంద్ర రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

హిందూపురం : యోగాతో ఆరోగ్యం మెరుగుపడుతుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత నాగేంద్ర గురూజీ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక పాండురంగనగర్‌లో వివేకనంద యోగా థెరపీ లో ధ్యానమందిరం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు ప్రొపెసర్ యాదాటి నరహరి, సప్తగిరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

పోలవరాన్ని ఎటిఎంలా వాడుకున్న చంద్రబాబు

ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

ప్రజాశక్తి -హిందూపురం

పోలవరాన్ని చంద్రబాబు ఎటిఎంగా వాడుకున్నాడని చెప్పిన బిజెపి నాయకులు ఇప్పుడు టిడిపిని చంకను ఎత్తుకున్నారని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ విమర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ అమరావతి వద్దన్న బిజెపి ఇప్పుడు ఏవిధంగా సమర్థిస్తారన్నారు. ఓట్లు, సీట్లు కోసం టిడిపి, బిజెపి, జనసేన ఎన్ని నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. జగనన్న పథకాలను కాపీ కొట్టి అవి ఇవీ ఇస్తామని చంద్రబాబు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. విక్‌ఎండ్ పోలిటిషియన్ శని, ఆదివారాల్లో హడావుడి చేయడం తప్ప చేసేది ఏమిలేని పవన్ కళ్యాణ్ తన మనుగడ, అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి పడుతున్న ప్రయత్నమిదని అన్నారు. వారాహి యాత్ర అని చెప్పి హడావుడి చేసిన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ నారా లోకేష్ పాదయాత్రకు ఇబ్బంది రాకూడదని నిలిచిపోయాడని ఇప్పుడు లోకేష్ పాదయాత్రకు జనాదరణ లేకపోవటంతో తను వారాహి వాహనం ఎక్కి ఊగిపోతున్నాడని విమర్శించారు. లోకేష్, పవన్ కలిసి నారాహిలో తిరగొచ్చుగా అని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో ఛైర్ పర్సన్ ఇంద్రజ, వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరువేణుగోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్

పుట్టపర్తి రూరల్ : అంగన్వాడీ కార్యకర్తల సమస్యలపై కలెక్టర్ కార్యాలయం వద్ద జులై 10 11న చేపడుతున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఐసిడిఎస్ పీడీ కార్యాలయానికి వెళ్లి నోడల్ అధికారి గాయత్రికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలకు వేతానాలు పెంచారని అదే రీతిలో ఆంధ్రాలో పెంచాలని కోరారు. ఐసిడిఎస్ బలోపేతానికి కనీస వేతనం, ఈఎస్ఐ ,పెన్షన్ ,పిఎఫ్, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాజిటీ అమలు తదితర సమస్యల పరిష్కరించాలంటూ జిల్లాలోని అన్ని సిడిపిఒ కార్యాలయాల్లో గురువారం వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు జూలై 10, 11వ తేదీల్లో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .దీనిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మునెప్ప. మంజులమ్మ, షర్మిల, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే బిసిల అభివృద్ధి : మాజీ మంత్రి పల్లె

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

బి సి వర్గాలకు మొదటినుంచి పెద్దపీట వేసింది తెలుగుదేశం పార్టీనే అని మాజీ మంత్రి, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బీసీ నాయకులు ఆధ్వర్యంలో బీసీల భరోసా బాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న పల్లె మాట్లాడుతూ, బీసీల సంక్షేమానికి, వారి అభివృద్ధికి టిడిపి ఎప్పుడు ముందుంటుందన్నారు. వైసిపి బీసీలకు రాజకీయంగా రిజర్వేషన్ల లో కోత విధించిందని రాజకీయంగా కూడా బీసీలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. 2024లో టిడిపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకు మునుపు జిల్లా రాష్ట్ర బీసీ నాయకులు మాట్లాడుతూ మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ నాలుగేళ్లలో నిత్యవసర వస్తువులు, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరిచిన అంశాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ గంగుల కుంట రమణ, గాండ్ల సాధికారిక సమితి కన్వీనర్ విశాలాక్షి, వడ్డెర సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, జిల్లా కన్వీనర్ పుల్లప్ప రవీంద్ర, బోయ సాధికారిక జిల్లా కన్వీనర్ బోయ రామాంజనేయులు, వడ్డెర్ల రాయలసీమ కోఆర్డినేటర్ ఎల్ఐసి నరసింహులు, గౌడ సాధికారిక జిల్లా కన్వీనర్ నీళ్ల రమణ గౌడు, బెస్త చలపతి, సామకోటి ఆదినారాయణ, వలిపి శ్రీనివాసులు, పీట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి రఘువీరాకు సన్మానం

మడకశిర : మాజీ మంత్రి రఘువీరారెడ్డిని గురువారం నియోజకవర్గ పరిధిలోని రొళ్ల మండలం ఎం రాయపురం గ్రామంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామంలో బ్రాహ్మణ సంఘం వారు నాగదేవత ప్రతిష్టాపన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి హాజరైన రఘువీరారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా బ్రాహ్మణ సంఘం వారు మాజీ మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాలూకా సంఘం అధ్యక్షుడు దీన్నే హట్టి నాగరాజు, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బిఎస్ గురుమూర్తి, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి ఆర్కే సూర్య ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

ధర్మవరం టౌన్ : ప్రజా సమస్యలను పరిష్కరించడమే గడప గడపకు మన ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఐదవ వార్డులో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, వివిధ విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది,వార్డు కౌన్సిలర్ లాలేనాయక్, వార్డ్ ఇన్‌ఛార్జి దాసు నాయక్, నాయకులు కాచర్ల అంజి, శంకర యుగంధర్,రవీంద్రారెడ్డి, హౌసింగ్ ఏఈ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సేవాభావంతో విధులు నిర్వర్తించాలి

కదిరి అర్బన్ : అంగన్వాడీకేంద్రాల్లో సేవా భావంతోనే విధులు నిర్వహించాలని సత్యసాయి జిల్లా ఐసిడిసి ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీకుమారి సూచించారు. ఈ మేరకు ఆమె గురువారం పట్టణ పరిధిలోని అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని కుటాగుళ్ల – 2 అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు, గర్భిణులకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. రికార్డులు నిర్వహణ, పౌష్టిక ఆహారం పంపిణీ, భోజనం తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒలు వరలక్ష్మి, రాధిక ,అంగన్వాడీకార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

రొద్దం : ఎవరెన్ని సార్లు చెప్పినా తమ తీరు మార్చుకోమన్నట్లు వ్యవహరిస్తున్నారు సచివాలయ సిబ్బంది. మండలంలోని లోచర్ల సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. గురువారం లైన్ మెన్ మాత్రం 10గంటలకు వచ్చి ఫీల్డ్ పై వెళ్లారు మిగిలిన సిబ్బంది ఉదయం 10:20 గంటలైనా హాజరుకాకపోవటంతో పలు పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని విధులకు హాజరయ్యే విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దిశా యాప్‌తో మహిళలకు రక్షణ

బత్తలపల్లి : ఆపద సమయాలలో ఆపన్న హస్తమిస్తున్న దిశ యాప్ గురించి బత్తలపల్లి పోలీసులు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. గురువారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని పోలీస్ స్టేషన్ సమీపన ఎస్ఐ శ్రీహర్ష, ఎఎస్ఐ సోమశేఖర్ మూర్తిల ఆధ్వర్యంలో పోలీసులు, సచివాలయ మహిళా పోలీసులు, మహిళ హోంగార్డులు జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలను నిలిపిస్మార్ట్ ఫోన్ కలిగిన ప్రతి ఒక్కరికి దిశ యాప్ గురించి అవగాహన కల్పించారు. వారి వారి ఫోన్లో దిశ యాప్ ను డౌన్లోడ్ చేయిస్తున్నారు. ఈ యాప్ అన్ని వర్గాల వారికి ఆపద సమయాలలో, అత్యవసర పరిస్థితులలో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మహిళలకు ఆపద సమయంలో దిశ యాప్ తోడుగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జనార్ధన్, సచివాలయ మహిళా పోలీసులు రేష్మ, నాగమణి, శిరోమణి, జీవిత, మహిళా హోంగార్డు హస్మ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ట్రాఫిక్

రొద్దం : మండలకేంద్రంలో నిత్యం ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారవుతోంది. దీంతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం మండల కేంద్రంలో పెనుకొండ పావగడ ప్రధాన రహదారిలో ఎదురుదురుగా బస్సులు రావడంతో కనీసం ఒక అర అడుగు కూడా బస్సులకు స్థలం లేక ఇబ్బందిగా మారింది. రోడ్డు సరిగ్గా ఉన్న కూడా దుకాణలు, వాహనాలు రోడ్డుపై పెట్టడంతో ఈ సమస్య నెలకొంటోందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని స్థానికులు కోరుతున్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

కదిరి అర్బన్ : ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీస్వామి వారి హుండీ ఆదాయం లెక్కింపును గురువారం నిర్వహించారు. నగదుగా రూ.83,20,170లు వచ్చినట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ గోపాలకష్ణ ,ఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మొత్తము 46 రోజులకు వచ్చినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వణాధికారి శ్రీ.వెండిదండి శ్రీనివాస రెడ్డి , ఆలయ కమిటీ ఛైర్మెన్ జెరిపిటి గోపాలక్రిష్ణ, హుండీ పర్యవేక్షణాధికారిగా నరసింహరాజు, తనిఖీ అధికారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హిందూపురము డివిజన్, దేవస్థానము సిబ్బంది, కెనరా బ్యాంకు, కదిరి మేనేజర్ మధుసుధన్ బ్యాంకు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పుట్టపర్తి, హిందూపురంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను సిఐటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ మేనేజర్ మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు జిఎల్. నరసింహులు సిఐటియు నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, ముస్తక్, నాగరాజు, ఫాజిల్, ఫైరోజ్, నారాయణ, మున్సిపల్ యూనియన్ నాయకులు జనార్ధన, తిరుపాలు, బాలకృష్ణ, నరసింహమూర్తి, రాజు, చంద్రప్ప, రామాంజి, చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్‌కార్మికులను రెగ్యులర్ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి ఆదుకోవాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పేరుతో తక్కువ వేతనాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు.

ధర్మవరం టౌన్ : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు, చెన్నకేశవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, పారిశుధ్యకార్మికులు మునిసపల్‌కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం కార్యాలయ ఎఫ్–1 ప్రశాంతికి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ నిరసనలో పారిశుధ్యకార్మికులు పుల్లన్న, ప్రసాద్, ముకుంద, శ్రీనివాసులు, బాలమురళి, సూర్యనారాయణ, రాజు, నరసమ్మ,పెద్దక్క, ముత్యాలు,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : మునిసిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య, అండర్ డ్రైనేజీ, ఇంజనీరింగ్ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ధర్నా చేశారు. గురువారం పుట్టపర్తి మున్సిపాలిటీ కార్మికులు మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ అలవెన్స్, రిస్కు అలవెన్స్ లు ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని, పక్కాగృహాలు నిర్మించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని మరణించిన కార్మికుల కుటుంబాలలో వారి స్థానంలో కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. సమస్యను పరిష్కరించే వరకు నిరసనలు తెలియజేస్తూ ఉంటామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఏఈ స్వాతి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెడపల్లి బాబా, పైపల్లి గంగాధర్, యూనియన్ నాయకులు గోవిందు, పెద్దన్న, నరసింహులు, నాగార్జున, కేశవ ఇంజనీరింగ్ కార్మికులు రమణ, రమేష్, గణేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: హిందూపురం మున్సిపాలిటీలో పని చేసే పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలని సిఐటీయు పట్టణ కార్యదర్శి నరసింహప్ప డిమాండ్ చేశారు. ఈ మేరకు హిందూపురం మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్లికార్జున మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని,సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జగదీష్, కోశాధికారి ఆనంద్, జాయింట్ సెక్రెటరీ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

సబ్సిడీతో విత్తన రాగులు పంపిణీ

రొళ్ల: మండల పరిధిలోని ఆర్బికెల్లో సబ్సిడీతో ఇంద్రావతి రాగులను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ రకం పంట కాలం 120 రోజులు ఉంటుందన్నారు. ఎకరాకు 10 నుండి 12 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుందని తెలిపారు. ఒక ఎకరాకి నాలుగు కేజీల చొప్పున ఇవ్వడం జరుగుతుందని, నాలుగు కేజీల ప్యాకెట్ పూర్తి ధర. రూ. 278లు కాగా రాయితీ రూ. 139 పోనూ రైతు వాటా రూ. 139లు చెల్లించాలన్నారు. రాగులు కావలసిన రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

చెక్‌పోస్టులో ప్రయివేటు వ్యక్తులను తొలగించాలి : సిఐటియు

పెనుకొండ : ఆర్టీవో చెక్‌పోస్ట్‌లో ప్రయివేటు వ్యక్తులను తొలగించి అక్రమ వసూళ్లు ఆపాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు వారు గురువారం ఆర్టీవో రవీంద్ర నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నిత్యం రాత్రి, పగలు సమయంలో ప్రైవేట్ వ్యక్తుల తో డ్రైవర్లు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైవర్ల డబ్బులు డిమాండ్ చేయడం డబ్బులు ఇవ్వకపోవడంతో డ్రైవర్ ను నానా దుర్భాషలాడి డ్రైవర్ పై దాడి చేస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. డ్రైవర్లకు రక్షణ లేకపోవడంతో వారు సిఐటియు నాయకులను ఆశ్రయిస్తున్నారన్నారు. వెంటనే ప్రైవేటు వ్యక్తులను తొలగించాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో ఆదివారం ఆర్టీవో చెక్ పోస్ట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, మండల సిఐటియు నాయకులు తిప్పన్న, మహబూబ్ బాషా, వజ్రం నాగప్ప, రెడ్డప్పరెడ్డి, మురళి, మహేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

గోరంట్ల : పట్టణంలో నాలుగో సచివాలయాన్ని ఎంపీపీ ప్రమీల మూర్తి గురువారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎంపీపీ రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయాలకు వచ్చే లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు

పశువులకు బీమా చేయించుకోండి

లేపాక్షి : రైతులు తమ పశువులకు బీమా చేయించుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ పెంచులయ్య సూచించారు. స్థానిక పశువైద్య శాలలో రైతులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిడి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి పాడి రైతులు తమ పశువుల కు వైస్సార్ పశు బీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడి వేణుగోపాల్, శివశంకర్ నాయక్, డాక్టర్లు కిషోర్ బాబు, జయశ్రీ, హేమలత, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కాలనీల్లో మొక్కల పెంపకం తప్పనిసరి

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి డివిజన్ పరిధిలో అనుమతి ఉన్నా అనుమతి లేకున్నా అభివృద్ధి చేస్తున్న లేఅవుట్లలో హౌస్ ప్లాంటేషన్ సెట్ బ్యాక్ ప్లాంటేషన్ తప్పకుండా చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆర్డీవో భాగ్యరేఖను పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. డివిజన్ వ్యాప్తంగా పరిశ్రమలకు, ప్రభుత్వం కేటాయించిన భూములలో 33శాతం చెట్లు నాటే విధంగా చట్టాన్ని అమలు చేయాలన్నారు. డివిజన్ వ్యాప్తంగా వాల్టా చట్టాన్ని ధిక్కరించి చెట్లు నరికి ఇటుక బట్టీలకు, సామిల్లులకు, పరిశ్రమలలోని బాయిలర్లకు అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా నుండి కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా కలప రవాణా చేస్తున్న వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ స్టేట్ లీగల్ అడ్వైజర్ లాయర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో నీటి వృథాను అరికట్టండి

బత్తలపల్లి : మండలంలోని కట్టకిందపల్లి చెరువుకట్ట మధ్యలో రంధ్రం పడడంతో నీరు వధాగా వెళుతోందని నీటి వృధాను అరికట్టాలని దంపెట్ల సర్పంచి చల్లా కరుణాకర్ రాయుడు కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఇరిగేషన్ డిఇ మహేశ్వర్ రెడ్డి,అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్‌తో కలిసి కట్ట కింద పల్లి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులో ముళ్లకంపలు అధికంగా ఉన్నాయని వెంటనే వాటిని తొలగిస్తే చెరువుకు ఎక్కడ రంధ్రం పడిందో గుర్తించవచ్చునని అన్నారు. రెండు మూడు రోజులలో చెరువులోని ముళ్లకంపలు తొలగించనున్నట్లు సర్పంచి చెప్పారు.

ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కొత్తచెరువు : జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తప్పవని శ్రీ సత్యసాయి జిల్లా హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు ఆయన గురువారం నారేపల్లి, మైలసముద్రం, కేసాపురం గ్రామాల్లో జరుగుతున్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రెండు వేల గృహాలకు పైగా మంజూరు చేశామన్నారు. ఇందులో 30 శాతం మాత్రమే గృహ నిర్మాణాలు కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సిద్ధారెడ్డి, తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, హౌసింగ్ ఎఇ రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం

బుక్కపట్నం : డ్రగ్స్‌రహిత సమాజాన్ని స్థాపిద్దామని సెబ్ ఇన్స్‌పెక్టర్ మాధవి కోరారు. గురువారం మండల కేంద్రంలో కాలేజీ విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత డ్రగ్స్ నిర్మూలనకు పాటుపడాలని తెలిపారు. గంజాయి, హెరాయిన్ వంటి వాటి జోలికి పోకుండా డ్రగ్స్ ను వదులుకొని మెరుగైన సమాజం కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

గోరంట్ల రూరల్ : శ్రీ సత్య సాయి జిల్లాలో తెలుగుదేశం కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి పేర్కొన్నాడు. ఈమేరకు ఆయన గురువారం గోరంట్ల మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా మండల పరిధిలోని కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అక్కులప్ప తండ్రి మునేప్ప రెండు రోజుల క్రితం మృతిచెందిన నేపథ్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువకార్యకర్త అనిల్ కుమార్ తండ్రి నాగభూషణప్పను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న గౌనివారిపల్లి పంచాయతీ మాజీ సర్పంచి సీనియర్ తెలుగుదేశం నాయకులు నారాయణప్పని పరామర్శించి పార్టీ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశ్వర్థ్ రెడ్డి, దేవ నరసింహప్ప, అజంతుల్లా, నీలకంఠ రెడ్డి, గౌనివారిపల్లి తిరుపాల్, నాగభూషణ, ఆంజనేయులు, చాంద్ బాషా, లక్ష్మీనరసు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ టీచర్‌కు సన్మానం

మడకశిర : మండల పరిధిలోని ఈచిలడ్డి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ బదిలీ అయిన తేజవతిని గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ తేజవతి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు పుష్పలత, సూర్య ప్రకాష్, జయన్నలకు స్వాగతం పలికారు.

జనానికి కరెంట్ బిల్లుల 'షాక్'

ప్రజాశక్తి- రొళ్ల

మే నెల కరెంటు బిల్లులు చూసి జనం లబోదిబోమంటున్నారు. ఎండకు కరెంట్ వాడకం పెరిగింది. దీంతో కరెంటు బిల్లులు కొద్దిగా పెరుగుతాయనే భావనతో జనం ఉన్నారు. అయితే ప్రభుత్వం వివిధ రకాల యూజర్ ట్రూ అప్ చార్జీల పేరిట బిల్లు మోత మోగించింది. వివిధ చార్జీల పేరుతో రూ. 300 దాకా చార్జీలు విధిస్తున్నారు. దీంతో మధ్యతరగతి వర్గాల్లోను ఈ బిల్లులు కలవర పెడుతున్నాయి. మొత్తం మీద 20శాతం బిల్లులు పెరిగినట్లు తెలుస్తోంది. కరెంటు చార్జీలు ప్రతి నెలా ఏదో రూపంలో పెంచుతూనే ఉన్నారు. ఈనెల వచ్చిన బిల్లులను పరిశీలిస్తే ఎప్పుడు వేసే చార్జీలతో పాటు మరో మూడు వివిధ చార్జీలు అదనంగా కలిపారు. అంటే ఆరు రకాల చార్జీలు వేశారు. విద్యుత్ వాడిన యూనిట్లకు వీటిని అదనంగా వడ్డించారు. మండల కేంద్రంలోని అగలి రోడ్డులో ఉన్న ఒక ఇంటికి వేసిన బిల్లులు పరిశీలిస్తే రూ.575 వచ్చింది. ట్రూ అప్ చార్జెస్ పేరుతో రూ. 8.76 పైసలు. బిల్ యూనిట్ చార్జెస్ పేరుతో రూ45. ఏప్రిల్ యూజర్ ఛార్జ్ పేరుతో రూ 243. లైన్‌లాస్ పేరుతో రూ75. ఇలా వివిధ రకాల పేరుతో బిల్లుల మోత మోయించారు. ప్రతినెల వాడుతున్న యూనిట్లకు నెల బిల్లు చెల్లిస్తూనే ఉన్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో యూనిట్ చార్జీలను నేరుగా పెంచితే వ్యతిరేకత వస్తుందని భావనతో ఇలా అడ్డదారులల్లో బిల్లులు పెంచడం పరిపాటిగా మారింది. యూజర్ చార్జెస్ పేరుతో బిల్లులు పెంచడం విడ్డూరంగా ఉంది. సర్దుబాటు పేరుతో ఒకసారి పెంచుతారు . ఇంధన ధరల పేరుతో మరోసారి పెంచుతారు. ఇలా కరెంటు బిల్లును పదేళ్ల క్రితం రూ .50 ఉంటే ఇప్పుడు రూ. 500 దాటింది. ప్రస్తుతం ఎండకు కరెంటు వాడకం కూడా పెరిగింది. దీన్ని అడ్డం పెట్టుకొని వివిధ రకాల చార్జీలు ఇప్పుడే వేశారు. మొత్తం మీద మధ్యతరగతి కుటుంబాలకు కరెంట్ బిల్లు ఒక సమస్యగా మారింది.

అధికంగా వచ్చిన కరెంట్ బిల్లు

నక్కలగుట్ట ఇంటి స్థలాల ఆక్రమణపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రంలోని నక్కలగుట్ట (చౌడేశ్వరీకాలనీ) లో ఇంటి స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మొదటి విడతలో 601 పట్టాలు,తరువాత 305 పట్టాలు నిరుపేదలకు ఇచ్చామన్నారు. ఇంటిస్థలాలు ప్రస్తుతం ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. అయితే ఎమ్మెల్యే శంకరనారాయణ కు భయపడి అధికారులు వీటిని పట్టించుకోవటం లేదని విమర్శించారు.ఈ అక్రమాలపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని చెప్పారు. నక్కలగుట్టలో శంకరనారాయణ అనుచరులు, వారి తొత్తులు ఒక్కక్కరు నాలుగు ఫ్లాట్లను కబ్జాలు చేసి ఒకో ఫ్లాటు లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కబ్జాకు గురైన చోట ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను కోరారు. ఈ సమావేశంలో నాయకులు సిద్దలింగప్ప, భానుకీర్తి, సంజీవరెడ్డి, రామకృష్ణ, నీరుగంటి చంద్ర, సర్పంచి నరసింహ, సూరి, కిష్టప్ప, గుట్టే గోవిందు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పార్థసారధి

మూడు చక్రాల స్కూటర్లను సద్వినియోగం చేసుకోండి

పుట్టపర్తి రూరల్ : వికలాంగులు మూడు చక్రాల స్కూటర్లను సద్వినియోగం చేసుకోవాలని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన వికలాంగులకు మూడు చక్రాల స్కూటర్లను గురువారం అందజేశారు. ఈకార్యక్రమంలో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, వికలాంగులు, వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, ఆర్‌డిఒ భాగ్యరేఖ, ఎంపిపి రమణారెడ్డి, పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ, సహాయ సంచాలకులు రసూల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క సెక్షన్ నిరాదరణకు గురికారాదన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. అర్హత ఉన్నా మూడు చక్రాల స్కూటర్లు రాని వారికి అందరికి కూడా స్కూటర్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వికలాంగులకు 2016లో వచ్చిన హక్కుల చట్టానికి ఎక్కడా విఘాతం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా రూ.1.26 లక్షలు విలువ చేసే 56 మూడు చక్రాల స్కూటర్లను ఎంపీ, తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, వయోవృద్ధుల సహాయ సంస్థ సూపరింటెండెంట్ రమణ, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, వికలాంగులుతదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

పెనుకొండలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, అంగన్వాడీలు

ప్రజాశక్తి -పెనుకొండ

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ శివకుమార్‌కు అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిరక్షణ కోసం అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం ,పెన్షన్, ఇఎస్ఐ ,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హెల్పర్ ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచాలని ప్రమోషన్ లో రాజకీయ జోక్యం అరికట్టాలని కోరారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో జూలై 10, 11 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పన్న, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రాజెక్టు అధ్యక్షురాలు బావమ్మ, మాబున్నీసా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సిడిపిఒకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్దె భవనాలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, రాజగోపాల్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీదేవి, సిఐటియు నాయకులు శ్రీకాంత్ ,మాబు, అంగన్వాడి కార్యకర్తలు శోభారాణి, నాగరత్న, భాగ్యమ్మ, శ్యామల, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హిందూపురం ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సిఐటీయు ఆధ్వర్యంలో అంగన్ వాడి కార్యకర్తలు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయు పట్టణ కార్యదర్శి నరసింహప్ప మాట్లాడుతూ అంగన్ వాడి కార్యకర్తలకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు శోభారాణీ, కార్యదర్శి లావణ్య,సెక్టర్ నాయకులు శైలమ్మ, భాగ్యమ్మ, వరలక్ష్మి, సిఐటియు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులను ఆదరిద్దాం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

వయోవృద్ధులకు వారి కుటుంబ సభ్యులు ప్రేమను పంచాలని రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు డాక్టర్ నరసింహులు శ్రీ సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, శాశ్వత సభ్యులు డాక్టర్ నిర్ధారణ కోరారు. పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాలలో గురువారం ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. తదుపరి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం డాక్టర్ నరసింహులు, సత్య నిర్ధారన్, పోలా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వయోవృద్ధులను వేధించడం, నిర్లక్ష్యం చేయడం లాంటివి పలుచోట్ల జరుగుతున్నాయన్నారు. ఈ సమాచారం బయట ప్రపంచానికి చెప్పలేని, చర్చించబడని సమస్యగా రూపు దాల్చిందని అన్నారు. వీటిపై స్వచ్ఛంద సంస్థలు, వృద్ధుల సంఘాలు, రెడ్ క్రాస్ సంస్థ, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ద్వారా చైతన్య పరచడానికి ఈ అవగాహన సదస్సులు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు సేవలు చేయడం నేటి యువతరం మర్చిపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం వృద్ధుల సహాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 14567ను ఉపయోగించుకోవాలని వద్ధులకు తెలియజేశారు. త్వరలో జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ ఉప శాఖలను ఏర్పాటు చేస్తూ వృద్ధులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.

రీ సర్వే వేగవంతం

ప్రజాశక్తి - చిలమత్తూరు

రీసర్వేను వేగవంతం చేయాలని సబ్‌కలెక్టర్ కార్తీక్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రీ సర్వే జరుగుతున్న తీరును సర్వేయర్, వీఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. భూ రీ సర్వే ను వేగవంతం చేయాలని ఆదేశించారు. కంబాలదిన్నె, మద్రిమాకులపల్లి, పోలాల్లో ఈనెల ఆఖరిలోపు భూ రీసర్వేని పూర్తిచేయాలని అన్నారు. దీంతోపాటు జులై నెలలో యజ్ఞశెట్టిపల్లి,సుబ్బారావు పేట భూములను రీసర్వే చేయాల్సి ఉంటుందన్నారు, ఇప్పటికే సర్వే చేయడంలో వెనుకబడిఉన్నారని గుర్తు చేశారు. ఎక్కడైన టెక్నికల్ సమస్యలు తలెత్తితే ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,డిప్యూటీ ఈ సర్వే తహశీల్దార్ యూనిఫ్ బాబు, డిప్యూటీ రీసర్వే ఇన్‌ఛార్జి చిట్టిబాబు,మండల సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

విద్యాభివృద్ధికి పెద్దపీట

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

పురస్కారాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

ప్రజాశక్తి మడకశిర

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణంలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని మండల విద్యాధికారి శ్రీనివాస భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రా రెడ్డి, ఎంపీపీ కవితా సత్యనారాయణ, కౌన్సిలర్ సుభద్రా నాగేంద్ర, సింగల్ విండో అధ్యక్షుడు రామిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధికి జగన్ కట్టుబడి ఉన్నారన్నారు. మంచి చదువులు చదవాలనే ఉద్దేశంతో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెమెంటో శాలువతో సత్కరించి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు గోపాల్, సత్యనారాయణ, శ్రీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరయ్యారు.

కదిరి టౌన్ : కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా జగనన్న ఆణిముత్యాలనకు ఎంపికైన విద్యార్థులకు కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి బహుమతులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవతో ప్రతి ఏడాది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కింద ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, విద్యాశాఖ అధికారులు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : పేద విద్యార్థులందరూ ఉన్న స్థితి నుంచి ఉన్నతస్థాయి చేరుకోవాలన్నదే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. స్థానిక అజీజియా ఉన్నతపాఠశాలలో గురువారం హిందూపురం నియోజకవర్గం వ్యాప్తంగా పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభకనపర్చిన విద్యార్థులకు అణిముత్యాలు పురస్కారాల అవార్డు ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యతోనే పురోగతి అభివద్ధి సాధ్యమౌతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ ఇంద్రజ, మాజీ సమన్వయకర్త కొండూరువేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో నరేంద్ర, ఎంఈవో గంగప్ప, నాగరాజు, కెజిబివి విద్యాలయం ప్రిన్సిపల్ నీలిమా, ఎంజెపి ప్రిన్సిపల్ మురళీమోహన్, కౌన్సిలర్లు రోషన్ అలీ, నాసిరాబాను, హెచ్ఎం రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్య

లేపాక్షి : మండలం పరిధిలోని పూలమతి పంచాయతీకి చెందిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన రామాంజినప్ప బేల్దారు పనిచేసుకొంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. ఈయనకు భార్య కల్పన, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ నేపథ్యంలో రామాంజినప్ప తాగుడికి బానిస అయ్యాడు. కుటుంబకలహాలతో భార్య పుట్టింటికి వెళ్లింది. మద్యానికి బానిస అయిన రామాంజిప్ప బుధవారం రాత్రి ఎవరు ఇంట్లో లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేషన్‌బియ్యం పట్టివేత

కొత్తచెరువు : ధర్మవరం ప్రాంతానికి చెందిన డ్రైవర్ చంద్ర ఈచర్ వాహనంలో రేషన్‌బియ్యాన్ని అక్రమంగా కర్నాటక ప్రాంతానికి తరలిస్తుండగా గురువారం తెల్లవారుజామున విజిలెన్స్ రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించి సీజ్ చేశారు. కర్ణాటకలోని బంగారపేటకు వాహనంలో 146 క్వింటాల బియ్యాన్ని తరలిస్తుండగా సీజ్ చేశారు. బియ్యంతో పాటు వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, విజిలెన్స్ సిఐ సాయి ప్రసాద్ రెడ్డి, ఎఇఇ కుల్లాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

గోరంట్ల రూరల్: చేసిన అప్పులను తీర్చలేని ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గోరంట్ల మండలం చింతలపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు... చింతలపల్లి గ్రామానికి చెందిన బి నాగరాజు (42) గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు తాడుతోఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. విషయాన్ని గ్రహించిన బంధువులు , గ్రామస్తులు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని ఎస్ఐ ఇక్బాల్ పరిశీలించారు. మృతుడికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

ధర్మవరం టౌన్ : పట్టణంలోని చిన్నూరుకు చెందిన గంటామల్లి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మతిచెందాడు. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలమేరకు....చిన్నూరు గ్రామానికి చెందిన గంటామల్లి బేల్దారిపనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ ఉండేవాడు ఈ క్రమంలో బుధవారం బేల్దారి పనులు ముగించుకుని ఇంటికి బయలుదేరాడు. అయితే చెరువుకట్ట వద్దగల శివాలయం సమీపంలో తన శరీరానికి ఉన్న సిమెంట్,మట్టి ఉండటంతో శుభ్రం చేసుకోవడానికి చెరువులోకి దిగాడు అక్కడ శుభ్రం చేసుకునే సమయంలో ప్రమాదవ శాత్తు కాలుజారి చెరువులోకి పడ్డాడు. అతనికి ఈత రాకపోవటంతో మునిగిపోయాడు. పోలీసులు సంఘటనస్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించారు

సబ్సిడీ విత్తన వేరుశనగ పట్టివేత

పుట్టపర్తి రూరల్: పక్కదారి పట్టిన సబ్సిడీ వేరుశగను అధికారులు సీజ్ చేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో నంది బోయిన భాస్కర్ ఇంట్లో నిల్వ ఉంచిన 84 బస్తాల కె- 6 విత్తన వేరుశనగ కాయలను తహశీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, ఏవో వెంకట బ్రహ్మం ఆధ్వర్యంలో గురువారం సీజ్ చేసి రైతు భరోసా కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా అధికారులు చెర్లోపల్లి భాస్కర్‌ని ప్రశ్నించగా ఈ వేరుశనగ కాయలు నాకు సంబంధించినవి కాదని నల్లమాడ మండలం వేలమద్ది గ్రామానికి చెందిన గోవిందరెడ్డివని తెలిపారు. అధికారులు గోవింద్ రెడ్డిని ప్రశ్నించగా తనకు 28 ఎకరాలు భూమి ఉందని అందులో ఈ ఏడు వేరుశనగ విత్తడానికి సమాయత్తం చేస్తున్నానని, అందుకోసం తనకు తెలిసినవారు ,తన బంధువుల వద్ద నుండి పట్టాదారు పాస్ పుస్తకాలను సేకరించి వారి ద్వారా విత్తన వేరుశెనగ కాయలను సమకూర్చుకున్నానని వివరించినట్లు అధికారులు తెలిపారు. అయితే ఆయన చెప్పిన సమాధానాలకు ఇక్కడ ఉన్న స్టాకుకు పొంతన లేని కారణంగా ఆ వేరుశనగ బస్తాలను సీజ్ చేసి చెర్లోపల్లి రైతు భరోసా కేంద్రానికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

మృతులకు నివాళి

మడకశిర రూరల్ : మండలం ఆముదాలగొంది గ్రామంలోని గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ డీలర్ హనుమంతరాయప్ప అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఈరన్న మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశ్వతప్ప, మంజునాథ, రఘు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని 25వ వార్డు శ్రీలక్ష్మీ చెన్నకేశవపురంలో టీడీపీ సీనియర్ కార్యకర్త జింకలరామాంజినేయలు(60) బ్రైన్ ట్యూమర్ తో గురువారం ఉదయం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, ఆ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జి భీమనేని ప్రసాదానాయుడు, కమిటీసభ్యులతో కలిసి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మృతునికుటుం బసభ్యులను పరామర్శించారు. మృతుని కుమారుడు జింకల సురేష్‌కు రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు.

నిబంధనలు పాటించని ప్రయివేటు పాఠశాలలపై చర్యలకు డిమాండ్

కొత్తచెరువు : నిబంధనలు పాటించని ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్తచెరువులో ఉన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ధర్మవరం టౌన్ : నియోజకవర్గంలోని పలు మండలాలలో వైసిపికి చెందిన ఇద్దరు కార్యకర్తలు మృతి చెందిన నేపథ్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి సుప్రియ గురువారం మృతుల కుటుంబాలకు ఆర్థికసాయాన్ని అందజేశారు. బత్తలపల్లి మండలం పోట్లమర్రి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త రామకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో మృతుని ఆ కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయలను అందజేశారు. ధర్మవరం పట్టణంలోని ఐదవ వార్డుకు చెందిన పామిశెట్టి వాసు గత నెల 29వ తేదీన ఆకస్మికంగా మృతిచెందాడు. దీంతో మృతుని కుటుంబసభ్యులకు 20 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు విరివిగా రుణాలు

ధర్మవరం టౌన్ : మహిళా సంఘాలకు విరివిగా రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని కెనరా బ్యాంక్ ఎల్డీఎం ఏవి రమణ కుమార్ బ్యాంకర్లకు సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెఎంఎల్బీసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ, జగనన్న తోడు, సబ్సిడీ రుణాలు, మహిళలు ఆర్థికంగా ఎదుగుదల కోసం చిరువ్యాపారాల నిమిత్తం రుణాలు పంపిణీ, బ్యాంకర్ల ద్వారా మహిళా సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర వాటిపై కెనరా బ్యాంక్ ఎల్డీఎం ఏవి రమణకుమార్ బ్యాంక్ సిబ్బంది, వైకేపీ సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏసీవో రామేశ్వరరెడ్డి, ఏపీఎం రఘునాథరెడ్డి, కనగానలపల్లి, రామగిరి, సీకేపల్లి మండలాలకు చెందిన ఏపీఎం. సీసీలు తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటల రైతులకు ప్రోత్సాహకాలు

ధర్మవరం టౌన్ : ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు, పూల తోటలు సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం నుంచి విరివిగా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు ఎంపీడీవో సౌజన్య కుమారి తెలిపారు. గురువారం మండల పరిధిలోని నిమ్మలకుంట, పోతులనాగేపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా సాగు చేస్తున్న చినీ, గులాబి తోటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఆసక్తి గల రైతులు ఏపీఓను సంప్రదించాలని ఆమె సూచించారు. అదే విధంగా పోతులనాగేపల్లి సచివాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అనీల్ కుమార్రెడ్డి, జేఈ నాగేంద్ర, టీఏ చంద్రకళ, ఎఫ్ఎలు శివకుమార్, మురళీ, రైతులు పాల్గొన్నారు.